

# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం | 12 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9


## 17న తెలంగాణ జాతీయ సమైక్యతా దినం

- జిల్లా కేంద్రాల్లో వేడుకలు
- ఖమ్మంలో జాతీయ జెండాను ఎగురవేయనున్న పువ్వాడ,
- భద్రాద్రి కొత్తగూడెంలో రేగా కాంతారావు
- మహబూబాబాద్‌లో సత్యవతి రాథోడ్



**ఖమ్మం, సెప్టెంబర్ 11(మనం బ్యూరో) :** ఈ నెల 17న తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో కలిసిన సందర్భంగా 17న వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెంలో ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు, మహబూబాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్ జాతీయ జెండాను ఎగురవేయనున్నారు.

## దోచుకోవడం...దాచుకోవడమే కల్వకుంట్ల కుటుంబ ప్రత్యేకత

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ భరతం పడతాం
- కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పునరేకీకరణ : సిఎల్పి నేత భట్టి
- పలువురు కాంగ్రెస్‌లో చేరిక



2 లో

## మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం అండ

రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రెండో రోజూ చెక్కుల పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబర్ 11(మనం బ్యూరో):** మున్నేరు వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక నయాబజార్ ప్రభుత్వ పాఠశాల అవరణంలో ఏర్పాటు చేసిన సభలో బాధితులకు రూ.1.50 కోట్ల విలువైన చెక్కులను అర్హులైన 1,718 మంది కుటుంబాలకు రెండవ రోజు మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసరాలు, గృహోపకరణాలు అందించినట్లు తెలిపారు. ఐటీసీ సహకారంతో బాధితులకు రూ. కోటి తో స్టీల్ సామన్లు, పరుపులు ఇచ్చినట్లు ఆయన అన్నారు. గృహ అవసరాల కోసం వస్తువులు 2లో..

## ఎట్టకేలకు సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలు

అక్టోబర్ 7న నామినేషన్ల ప్రక్రియ షురూ..
27న పోలింగ్, అదే రోజు ఫలితాలు






**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11 (మనంప్రతినిధి):** ఎట్టకేలకు సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించనున్నారు. గత రెండేళ్ల కాలంగా ఎన్నికలు లేకుండా పెండింగ్లో ఉన్న ఈ అంశం తాజాగా కేంద్ర లేబర్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో గుర్తింపు సంఘం ఎన్నికలకు మార్గం సుగమం అయింది. వచ్చేనెల 7వ తేదీన నామినేషన్ ప్రక్రియ, ప్రారంభించి 9వ తేదీన , స్క్రూట్నీ నిర్వహించి, అదే రోజు ఎన్నికల్లో పోటీ చేసే యూనియన్ల తుది జాబితాను తయారు చేస్తారు. పదవ తేదీన గుర్తులు కేటాయిస్తారు. 27వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. గత రెండు పర్యాయాలు, సింగరేణి గుర్తింపు సంఘంగా గెలుపొందిన బిఆర్ఎస్ అనుబంధ యూనియన్ టిబి జీకేఎస్ తో, ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి, సీఐటీయూ, బి ఎం ఎస్, హెచ్ఎంఎస్, ఇఫ్టూ యూనియన్ లు గుర్తింపు సంఘాల ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

సింగరేణి సంస్థ వ్యాపించి ఉన్న ఆరు జిల్లాలలో ఇప్పటికే యూనియన్ల ఎన్నికల కోలాహలం కనపడుతోంది. మొత్తం సింగరేణిలో 42 వేల మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. 2021తో పదవీ కాలం ముగిసినా ఇంతవరకూ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించడంతో బొగ్గు గనులు ఓపెన్ కాస్ట్ కార్యాలయాల వద్ద సందడి వాతావరణం కనపడనుంది. ఆయా యూనియన్లకు సంబంధించిన నేతలంతా ప్రచార వ్యూహాలను రూపొందిస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేసి కార్మికుల ఓట్లను ఆకర్షించేందుకు కసరత్తులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుసంధాన యూనియన్ గా ఉన్న టీబీజీకేఎస్ యూనియన్ ను ఎదుర్కొనేందుకు, ఒత్తులు ఏర్పాటు చేసుకునేందుకు రెండు 2లో..



## రూ.1,600 కోట్లతో ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి

- అధినేత అప్పగించిన బాధ్యతను అక్షరాలా నెరవేరుస్తా..
- దశాబ్దాల పోడు సమస్యకు పరిష్కారం చూపిన కేసీఆర్
- రోడ్‌షోలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర
- అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి: ఎమ్మెల్యే హరిప్రియ

2 లో

# దోచుకోవడం...దాచుకోవడమే కల్వకుంట్ల కుటుంబ ప్రత్యేకత

**– కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ భరతం పడతాం**

**– కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**– రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పునరేకీకరణ : సిఎల్పి నేత భట్టి**

**– పలువురు కాంగ్రెస్‌లో చేరిక**



**ముదిగొండ, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** దోచుకోవడం.... దాచుకోవడమే కల్వకుంట్ల కుటుంబ ప్రత్యేకత అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ముదిగొండ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్లోకి చేరుతున్న సందర్భంగా వెంకటాపురం గ్రామంలోని ఆర్. కె. ఫంక్షన్ హాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోటా రాంబాబుతో కలిసి ర్యాలీగా వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారితో కలిసి కాంగ్రెస్ లోకి చేరుతున్న వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దోచుకుని దాచుకున్న సొత్తంతా బీఆర్ఎస్ నాయకుల నుంచి కక్కిస్తామన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ రాకముందు ఉన్న ఆస్థి ఎంత ? ఇప్పుడెంతా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులకు రంగులేయడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. తెలంగాణకు ఈనెల 17న సోనియమ్మ వచ్చి ఐదు ఖచ్చితమైన డిక్లరేషన్ అమలు హామీలను ప్రకటిస్తారని తెలిపారు. లక్షలాదిగా మనమంతా తరలివెళ్లి సోనియమ్మ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చేసేది చెప్పడం... చెప్పింది ఖచ్చితంగా చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని పేర్కొన్నారు. తెలంగాణను ధనిక రాష్ట్రాన్ని చేస్తామని చెప్పి ఐదులక్షల రూపాయాల అప్పుల్లోకి తీసుకెళ్లిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మరోమారు గుర్తు చేశారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో మన కలలను నెరవేర్చుకుందామని పేర్కొన్నారు. మధిర కాంగ్రెస్ అభ్యర్థిని రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మందారపు నాగేశ్వరరావు, కందిమల్ల వీరబాబు, మండల నాయకులు అనంతరెడ్డి, రాఘవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,600 కోట్లతో ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి

**రోడ్‌షోలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**

**అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి: ఎమ్మెల్యే హరిప్రియ**

**ఇల్లెందు, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** సుమారు రూ.1,600 కోట్లతో ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, దశాబ్దాల పోడు భూముల సమస్యకు సీఎం కేసీఆరే పరిష్కారం చూపారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ మరోసారి విజయం సాధిస్తుందన్నారు. ఇల్లెందులో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో ఆయన మాట్లాడారు. పార్టీ అధినేత కేసీఆర్ ఇల్లెందు, కొత్తగూడెం నియోజకవర్గాలకు తనను ఇన్చార్జిగా నియమించారని, ఆయన అప్పగించిన బాధ్యతను అక్షరాలా నెరవేరుస్తామని అన్నారు. అధికారంలో లేని రాష్ట్రాలను దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే కేంద్రం జమిలి ఎన్నికలు తీసుకురావాలని చూస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి ఆగస్టులోనే సీఎం కేసీఆర్ ఎన్నికల యుద్ధానికి దిగారని గుర్తుచేశారు. కొన్ని పార్టీలకు ఈ నియోజకవర్గంలో అభ్యర్థులే లేరని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ 10కి 10 సీట్లు గెలుచుకుంటుందని స్పష్టం చేశారు.

**అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి: హరిప్రియ**

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే హరిప్రియ పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధిని గమనించి రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

**రవిచంద్రకు ఘన స్వాగతం..**

ఎన్నికల ఇన్చార్జిగా మొదటిసారి ఇల్లెందుకు వచ్చిన ఎంపీ వద్దిరాజుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికాయి. ఎంపీలు వద్దిరాజు, కవిత, ఎమ్మెల్యే హరిప్రియ కలిసి తొలుత ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 200 కార్లు, 1100 బైకులు, 70 ఆటోలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, బానోత్ హరిసింగ్, నాదెండ్ల శ్రీనివాస్, పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేశ్, ప్రసాద్, హన్మంతరావు, లక్ష్మణ్, గణేశ్, ఉమాదేవి, జానీ, పానుగంటి రాధ, గంగుల సత్యనారాయణ, గిన్నారపు రాజేశ్, జేకే శ్రీను, మేకల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధితులకు ప్రభుత్వం అండ



(మొదటి పేజీ తరువాయి)

పంపిణి చేస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రూ. కోటి, తన కోడలు అపర్ణ తాత కంపెనీ నుండి రూ. 50 లక్షలు మొత్తం రూ.1.50 కోట్లు ముంపు బాధితుల సహాయార్థం కలెక్టర్ ఖాతాలో జమచేసినట్లు ఆయన తెలిపారు. అట్టి మొత్తాన్ని బాధితులందరికి సమానంగా పంపిణి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఎంపి బండి పార్థసారథి రెడ్డి కి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నేరు వరద ముంపు కుటుంబాలు 1,718 గృహాలకు ఒక్కో కుటుంబానికి దాదాపు 15వేలు అందజేసినట్లు ఆయన అన్నారు. ఇకపై మున్నేరు పరివాహక ప్రాంతంలోని ముంపు బాధితులకు ఇక ఇబ్బందులు రావని, మున్నేరుకు ఇరువైపులా ఆర్సీసి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 690 కోట్లతో నిర్మించనున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని తెలిపారు. మున్నేరు పై బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి పక్కనే మారో నూతన బ్రిడ్జిని రూ.180 కోట్లతో నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రసంగించారు. కార్యక్రమ అనంతరం మంత్రి, విద్యా శాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలిమ్ కో ల అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కల పిల్లలకు ఉచితంగా పరికరాల పంపిణి చేశారు. మత్యశాఖ అధ్వర్యంలో రూ.8 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బోట్ లను మంత్రి చేతుల మీదగా శాఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కార్పొరేటర్ లు గోవిందమ్మ, మాటేటి లక్ష్మీనాగేశ్వరరావు, నాయకులు ఆర్జెసి కృష్ణ, తోట రామారావు, పగడాల నాగరాజు, రుద్రగాని ఉపేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ, మామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ధంసలాపురంలో చెక్కులు పంపిణీ**

ఖమ్మం మున్నేరు వరద ముంపుకు గురైన నిర్వాసితులకు ఖమ్మం దంసలాపురం లోని కందగట్ల ఫంక్షన్ హాల్ నందు ఆర్థిక సాయం చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, నాయకులు ఆళ్ళ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయం ప్రారంభం**

ఖమ్మం జెడ్పీ కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యనిర్వహాక ఇంజనీర్, విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డివిజన్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్ కి మంత్రి అభినందనలు తెలిపారు. జిల్లాకు మెరుగైన సేవాలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జెడ్పి సిఇఓ అప్పారావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ రాంచంద్ర మౌళి, ఈఈ కెవికె శ్రీనివాస్ రావు, డిఈ కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి యుసిఎంఏఎస్ (అబాకస్) పోటీల్లో 'హార్వెస్ట్' విద్యార్థులు ప్రతిభ



**ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** ఈ నెల 2వ తారీఖున పంజాబ్లోని జలంధర్ జరిగిన జాతీయస్థాయి యుసి ఎంఏఎస్(అబాకస్) పోటీల్లో హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి విజేతలుగా నిలిచారని హార్వెస్ట్ విద్యాసంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంతో మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో తెలంగాణా రాష్ట్రం నుండి 21 మంది, హార్వెస్ట్ పాఠశాల నుండి ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న 21 మంది విద్యార్థులలో ముగ్గురు విద్యార్థులు రన్నరప్ సాధించగా అందులో ఇద్దరు విద్యార్థులు హార్వెస్ట్ విద్యాసంస్థలైన స్ప్రింగ్లీఫ్ పాఠశాలకు ఒకరు, హార్వెస్ట్ పబ్లిక్ స్కూలుకు ఒకరు కావడం గమనార్హం. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి 6 మెరిట్ ప్రైజులు సాధించగా అందులో రెండు హార్వెస్ట్ పాఠశాలకు రావడం గర్వకారణమని హార్వెస్ట్ పాఠశాల ప్రిన్సిపల్ పార్వతిరెడ్డి, కరస్పాండెంట్ పి. రవిమారుత్ పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత గొప్పగా రాణించాలని అభిలాషించారు. ఈ అబకస్ పోటీలు హోల్ బ్రైన్ డవలప్మెంట్కు ఉపకరిస్తుందని చిన్నతనం నుండే అభ్యాసన చేయడం వలన ఎంతో ఉపయోగకరమని తమ పాఠశాలలో ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన అబకస్ శిక్షకురాలు ఎం.డి మల్లికని అభినందించారు..

# ఎట్టకేలకు సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

మూడు సంఘాలు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. సార్వత్రిక ఎన్నికలకు మరో రెండు నెలల గడువు మాత్రమే ఉండడంతో, ప్రధాన పార్టీల అనుబంధం సంఘాలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. సింగరేణి గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికలు అంటే ఆషామాషీ కాదు. ఆరు జిల్లాల వ్యాప్తంగా విస్తరించి ఉన్న సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలు, రాష్ట్రంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై ప్రభావం చూపిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దీంతో ఈసారి సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికలలో ఎవరికి వారే ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపు సాధించేందుకు వారాహోరి పోరుకు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకి ముందే సింగరేణి గుర్తింపు ఎన్నికలు జరగడం నాయకుల్లో గుబులు పుట్టిస్తుందనడంలో సందేహం లేదు.

# కళ్యాణ లక్ష్మి పథకం దేశానికే ఆదర్శం

**మధిర, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 116 కళ్యాణ లక్ష్మి చెక్కులను మధిర తహశీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు సోమవారం అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఅర్ ఉద్యమ సమయాయంలో ఉన్నప్పుడు ఒక గ్రామంలో ఇల్లు కాలిపోయింది. అంతే కాకుండా ఇంట్లో బిడ్డ పెళ్లి కోసం దాచుకున్న 50వేల రూపాయలు కాలిపోయాయని, బాధితులు కుటుంబం కెసిఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇది ప్రతి పేద కుటుంబ సమస్యగా భావించి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఏ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణా లో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఓక పేద ఇంటి ఆడబిడ్డకు మేన మామ లాగా రాష్ట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఒక లక్ష 116 రూపాయలు అందజేస్తున్నారన్నారు. గతంలో పేదలు ఆడపిల్లలు వివాహాలు చేయాలంటే అనేక ఇబ్బందులు పడే వారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ప్రజలు సంతోషంగా, ఎటువంటి అప్పులు లేకుండా వివాహాలు చేస్తున్నారని అయిన అన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని మూడో సారి ఆదరించాలన్నారు. ముఖ్యమంత్రిగా ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,చావా వేణు, వైవి. అప్పారావు, డిప్యూటీ తహసిల్దార్ రాజేష్ మేడికొండ కళ్యాణి, ధారావత్ మాధవి, గద్దల మాధురి, పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధిక ధరలను తగ్గించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలను తగ్గించాలని రాష్ట ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యు షేక్ బషీరుద్దీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారులకు వచ్చినటువంటి బిజెపి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు 12సార్లు బెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారని అట్లాగే రాష్ట ప్రభుత్వం దళితులందరికీ దళిత బంధిస్తానని బీసీ బందు మైనార్టీ బందు అందరికీ బంధువులు ఇస్తామని చెప్పేసి వందలో ఇద్దరి మాత్రమే ఇచ్చి మెజార్టీ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అట్లాగే గృహలక్ష్మి పథకం కింద అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వకుండా కొంత మందిని ఎమ్మెల్యే జోక్యంతో ఇచ్చి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అట్లాగే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని భక్త రామదాసు ప్రాజెక్టు కింద లింకు కాలువలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు సమస్యలతో కూడిన మెమొరాండాన్ని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న దాసరి మహేందర్ నాగాటి సురేష్ వడ్ల ఉమేష్ బింగి రమేష్ మధు కొమ్ము నాగేశ్వరరావు నాగరాజు ఎస్ రాము ముత్తయ్య జానీ తదితరులు పాల్గొన్నారు



# నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాల అమలు చేయాలి

**కారేపల్లి, సెప్టెంబర్11 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజలందరికీ వర్తింప చేయాలని సిపిఎం వైరా నియోజకవర్గ నాయకులు భూక్యా వీరభద్రం అన్నారు. మండల సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి తహశీల్దార్ వంకాయల సురేష్ కువార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను కార్యకర్తలకు రావాలని చూస్తుంటారని అధికారులు వాటికి విరుద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చేయాలని కోరారు. బీసీ రుణాలు, గృహ లక్ష్మి, దళిత బంధు పథకాలలో దళారుల ప్రమేయం లేకుండా చేయాలన్నారు. అనంతరం ఆశ కార్యకర్తలు నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతు తెలిపారు. ఏళ్ళ తరబడి వెట్టి చాకిరి చేయించుకుంటున్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్న ఆశా కార్యకర్తల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, జిల్లా వ్యకాస నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు



**కారేపల్లి, సెప్టెంబర్11 (మనం న్యూస్):** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలు ఛలో హైదరాబాద్ నేపథ్యంలో సోమవారం కారేపల్లి పోలీసులు ఆశా కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ లో అరెస్ట్ చేసి ప్రైవేటు వాహనంలో పోలీస్ స్టేషన్ కి తరలించారు. ముందస్తు అరెస్ట్ అయిన ఆశా కార్యకర్తలు వాంకుడోత్ కమల, భూక్య సుజాత, భూక్య దేవి, లావుడియా గమలి, వాంకుడోత్ కృష్ణమ్మ, సరోజ, ఈశ్వరి, కుంజ పద్మ, జరుపల మంగ, జంగా కళ్యాణి, కరుణ, కుమారి, సరస్వతి, సిపిఎం మండల కార్యదర్శి నరేంద్ర తదితరులు ఉన్నారు.

## ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం



**మధిర, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** అటవీ అమర వీరుల దినోత్సవం సందర్భంగామధిర రేంజ్ కార్యాలయం నందు రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మధిర రేంజ్ ఆఫీసు నందు మౌనం పాటించి అమరులైన అటవీ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నందు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ అమరులకు నివాళులర్పించిన వారిలో అటవీశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్ర కు మండల టిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం



**కారేపల్లి, సెప్టెంబర్11 (మనం న్యూస్) :** రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ రాష్ట నాయకుడు వద్దిరాజు రవిచంద్రకు మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. ఇల్లందు నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు వెళుతున్న ఎంపీ రవిచంద్రకు మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్స్ సెంటర్ లో బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కారేపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో 10 సీట్లు బీఆర్ఎస్ గెలుచుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదేర్ల రాములు, షేక్ మునీర్ పటేల్, గుగులోతు నారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డీడీలు కట్టిన వారందరికీ గొర్రెల పంపిణీ చేయాలి

## ఎంపిడిఓకు జిఎంపిఎస్ వినతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం కోసం బ్యాంకుల్లో డీడీలు కట్టిన ప్రతి కురుమ యాదవులకు తక్షణమే గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల కమిటీ సమావేశం ఎడ్ల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకానికి అర్హులైన కురుమ యాదవులు డీడీలు చెల్లించి 14 నెలలు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. లబ్దిదారులు ప్రైవేటుగా అప్పులు తెచ్చి డీడీలు కట్టడంతో అప్పులకు వడ్డీలు పెరగడంతో అవి తీర్చలేక గొర్రెలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు, బీసీ బందు వంటి పథకాలకి లేని వాటాదనం గొర్రెల పంపిణీ పథకానికి యాదవ కురుమలు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించారు. డిడీ డబ్బులు కూడా ప్రభుత్వమే భరించి పథకాన్ని అమలు చేయాలని కోరారు. గత రెండు నెలలుగా జిల్లాలో అధికారులు అరకొరగా గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతూ ఆర్భాటపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు జిల్లా వ్యాప్తంగా 11 వేల మంది డీడీలు కడితే కేవలం 520 మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు.



ఈ నేపథ్యంలో డీడీలు కట్టినా గొర్రెలు పంపిణీ చేయకపోవడంతో అప్పుల పాలైన కురుమ యాదవులు ఉన్న గొర్రెలను అమ్ముకుంటుంటే యాదవ, కురుమ జాతినే దొంగలుగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గొర్రెల పంపిణీ పథకం యాదవ, కురుములు అడిగితే తెచ్చింది కాదని ఆచరణలో సాధ్యం కాదని తెలిసి కూడా ప్రభుత్వమే తన రాజకీయ లబ్ధి కోసం తీసుకొచ్చి కురుమ యాదవులపై అనేక రకాల ఆరోపణలు చేస్తూ అబాసుపాలు చేస్తుందన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నగదు బదిలీ రూపంలో గొర్రెలు పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భారీ ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఎంపీడీవో కే జమలారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించి తక్షణమే గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రభుత్వం యాదవ్ కురుమల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యడ్ల తిరుపతిరావు, జిల్లా డైరెక్టర్ మల్లెబోయిన శ్రీనివాసరావు, నాయకులు ఏనికె నరసింహారావు, చిలకల భూషయ్య, వలరాజు, మార్తి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ దీక్షకు బొమ్మెర మద్దతు



**మధిర, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** మధిర పట్టణ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి సంపూర్ణ మద్దతు తెలియజేసి కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై చేస్తున్న అలసత్వంను తీవ్రంగా ఖండించి వెంటనే పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ బొమ్మెర రామమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ , ఎం ఎస్ పి ఇంచార్జ్ కోట హనుమంత్ రావు, కో ఇంచార్జ్ కనకపూడి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండూరి రాజేష్, జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ బొబ్బిల్లపాటి బాబురావు, మండల అధ్యక్షులు పగిడిపల్లి వినోద్, సిద్దినేనిగూడెం సొసైటీ వైస్ చైర్మన్ తాటి సురేష్, బొమ్మెర సేవాధలం నాయకులు అరవింద్, వంశీ, కళ్యాణ్ పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకురాలు నామ వెంకట రావమ్మ మృతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** సిపిఎం సీనియర్ నాయకురాలు నామ వెంకట్ రావమ్మ మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలవూలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఎర్రజెండా బాటలో నడిచారని ఆమె మృతి పార్టీకి తీరని లోటు అని మనిషి చనిపోయినంత వరకు కూడా పార్టీ సభ్యులుగా రెన్యువల్ చేసుకుంటూ ఎర్రజెండా బాటలో పయనించారని ఆయన కొనియాడారు ఆమె కుటుంబానికి సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న నాగాటి సురేష్ కొత్తపల్లి మధు రేపాకుల వెంకన్న గొల్ల ఉమేష్ ఉపేందర్ దొండేటి నిర్మల్ రావు వీరభద్రం బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**కల్లూరు, సెప్టెంబర్ 11( మనం న్యూస్):** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెను విజయవంతం చేశారు. సిఐటియు కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ నందు సభ నిర్వహించారు. అంగన్వాడి యూనియన్ జిల్లా బాధ్యులు పి నాగమణి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలవాల విఠల్ రావు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్ర సౌకర్యాలు కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు హెల్పర్లకు, 5 లక్షలు ఇవ్వాలని, జిపిఎస్ యాప్ ను రద్దు చేయాలని, రోజుకు మూడుసార్లు ఫోటోలు పెట్టే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, జీవో నెంబర్ 14, 19,8, తక్షణమే సవరించాలని, 2018 అక్టోబర్ లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్ కు 1500, హెల్పర్ కు 750 మినీ వర్క్ 1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియల్ తో సహా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ నాయకులు తన్నీరు కృష్ణ అర్జున్ రావు, సత్యనారాయణ రెడ్డి, మాదాల వెంకటేశ్వరరావు, అంగన్వాడి యూనియన్ బాధ్యులు వాణి శ్రీ,జ్యోతి, వేమిరెడ్డి. శ్రీదేవి,నిర్మల, ప్రభావతి,ప్రేమ బాయ్, జ్యోతి పుష్ప, జి. అంజలి,డి. సత్యవతి, వి. విజయలక్ష్మి, డి. శ్రీలక్ష్మి, పి లక్ష్మి ప్రసన్న, సరస్వతి, తదితరులు పాల్గొని సమ్మెను విజయవంతం చేసి అనంతరం ఎమ్మార్వో కి వినతి పత్రం అందించారు. నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ కార్యకర్తల పైన అధికారులు,ఎన్ని రకాల ఒత్తుడులు తీసుకొచ్చినప్పటికి కల్లూరు ప్రాజెక్టులో అత్యధిక సంఖ్యలో పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెను విజయవంతం చేశారు.



# జానపద కళాకారుడు కోండ్రు వెంకయ్య మృతి



**తిరుమలాయపాలెం,**

**సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** మండల పరిధిలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన జానపద కళాకారుడు కోండ్రు వెంకయ్య (65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పలువురు వెంకయ్య భౌతికకాయాన్ని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# కథా రచయిత రాచమళ్ళ ఉపేందర్ కు 'కీర్తి పురస్కారం' ప్రదానం



**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన కథా రచయిత రాచమళ్ళ ఉపేందర్ కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హాస్య రచన విభాగంలో 'కీర్తి పురస్కారాన్ని ప్రదానం చేసింది. సోమవారం హైదరాబాద్ లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవం సభలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు తంగేడు కిషన్ రావు, ముఖ్య అతిథి పద్మభూషణ్ శాంతా బయోటెక్ వ్యవస్థా కులు డాక్టర్ కె.ఐ వరప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా ఉపేందర్ పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం గత 15 సంవత్సరాలుగా ఉపేందర్ చేస్తున్న సాహితీ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఆచార్యులు, నగరానికి చెందిన ప్రముఖ కవులు, రచయితలు, సాహితీ వేత్తలు పాల్గొన్నారు. ఉపేందర్ పురస్కారం అందుకోవడం పట్ల అక్షరాలతోవ సాహితీ సంస్థ నిర్వాహకులు నావూ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, ఉరిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి



**తిరుమలాయ పాలెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):**

మద్యానికి బానిసై ఓ వ్యక్తి పురుగుల మందు త్రాగి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది పోలీసులకు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన చింతల వీరయ్య 52 సంవత్సరాలు గత కొంతకాలంగా నిత్యం మద్యం త్రాగుతూ బానిసై ఏటువంటి పనులు చేయకపోవడంతో ఆదివారం పంట చేనులో పనిచేయాలని భార్య కుమారులు చెప్పటంతో అతను తన చేనులో ఉన్న ఏదో పురుగుల మందు త్రాగి స్ప ృహ తప్పి పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆదివారం సాయంత్రం మృతి చెందాడు మృతుడుకు భార్య ఇద్దరు కుమారులు కలరు మృతుని కుమారుడు చింతల అశోక్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

– అదనపు కలెక్టర్ రాంబాబు

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11 (మనంప్రతినిధి) :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాసర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హానికలిగిస్తా యన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీందర్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, డిపిఒ రమాకాంత్, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కె.రంగాకిరణ్, దారా రమేష్, వందనపు శ్రీధర్, జి.వెంకటేశ్వరరావు, చింతల చెరువు శ్రీనివాస్ రావు, జల్లారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గండిని పూడ్చిన అధికారులు

...మనం కథనానికి స్పందించిన అధికారులు


మునుకుళ్ల మేజర్ కాల్వకు గండి...





**కల్లూరు, సెప్టెంబర్ 11( మనం న్యూస్):** మండలంలోని రఘునాధ గూడెం సమీపంలో సాగర్ కాలువ నుండి వెళ్లే మునుకుళ్ల మేజర్ కాలువకు గండిపెట్టి రైతులను నష్టపరిచి, నీటిని చోరీ చేసిన దుండగులు పై' మునుకుళ్ళ మేజర్ కాలువకు గండి' శీర్షికతో ప్రచురించిన మనం దినపత్రిక కథనానికి యన్ యస్ పి అధికారులు స్పందించారు. సోమవారం ఘటనా స్థలానికి చేరుకొని జెసిబి సహాయంతో పడిన గండిని పూడ్చారు. ఈ సందర్భంగా యన్ యస్ పి డి ఈ వి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎవరైతే అక్రమంగా కాలువకు గండి పెట్టి స్వార్థ ప్రయోజ నాలకు పాల్పడ్డారో వారిపై కేసు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుక ుంటామని తెలియజేశారు. రైతుల పంట పొలాలకు ఇచ్చిన నీటిని వృధా చేయడమే కాకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన దుండగులను ఉపేక్షించలేదని తెలిపారు. స్థానికుల ద్వారా ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను గుర్తించి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడరాదని తెలిపారు.

# అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** ఏఐటియూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్ వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియూసీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, సిపిఎం మండల నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు తంగెళ్ల మోడీ శివకృష్ణ, సుంకుపాక ధర్మ మాట్లాడుతూ అంగనవాడి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలికి పోగు శ్రీను, బెజవాడ రాము, ఏఐటియూసీ, సిఐటియు నాయకులు అంగన్వాడి కార్యకర్తలు




## ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మనం ప్రతినిధి):** సోమవారం లక్ష్మి దేవిపల్లి మండలంలోని సెంట్రల్ పార్కులో నిర్వహించిన అటవీ అమరవీరుల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. అడవుల సంరక్షణలో భాగంగా , విధి నిర్వహణలో గుత్తి కోయల చేతిలో హత్యకు గురైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస రావు కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం అడవుల సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి డాక్టర్ వినీత్ జి, జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ ఆర్థిక సాయం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** మండలంలోని చెరువు మాదారం గ్రామంలో ఇటీవల మరణించిన రాతిక్రింది సాయికిరణ్, కొండ పున్నయ్య కుటుంబాలను సోమవారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి కిరణ్, కొండా పున్నయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ట్రైకార్ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

### గిరిజన సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ట్రైకార్ నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పీ గౌతమ్‌ని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి గిరిజన ట్రైకార్ నిధులను విడుదల చేయకుండా పెండింగ్లో ఉందనీ, బ్యాంకర్లు లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారనీ, ఎంపీడీవో కార్యాలయం చుట్టూ లబ్ధిదారులు మూడు సంవత్సరాలు నుంచి తిరిగిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఇకనైనా స్పందించి గిరిజనుల ట్రైకార్ నిధులను తక్షణమే మంజూరు చేసి గిరిజనులకు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసుమంచి,తిరుమలాయపాలేం మండల సభ్యులు ధారావత్ వెంకన్న నాయక్, భాస్కర్ నాయక్, సురేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్,శ్రీను నాయక్, అశోక్,గాంధీ,రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మనం ప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు నిశిత పరిశీలన చేయాలని, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన ముఖ్యమైన దరఖాస్తులు... పాల్వంచ మండలం, పాత పాల్వంచకు చెందిన పెరువమాళ్ళపల్లి మరియమ్మ జాన్ మోజేష్ తమకు వివాహం జరిగి 35 సంవత్సరాలు తమకి ఒక సంతానమని, కూలి పనులు చేసుకుంటూ ఇన్ని సంవత్సరాలు కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నామని తమ యొక్క ఆర్థిక పరిస్థితి కిరాయి కట్టుకోలేని స్థితిలో ఉన్నందువలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డి ఆర్ వో కు ఎండార్స్ చేయడం జరిగింది. అశ్వరావుపేట మండలం, పాపిడి గూడెంకు చెందిన నాలి మహా లక్ష్మయ్య సర్వే నెం.909/1 లో 3 ఎకరాల భూమి కలదని, సదరు భూమి తమ ఆధీనంలోనే ఉన్నదని కానీ ధరణి పోర్టల్ నందు అదే గ్రామానికి చెందిన ఆళ్ల నాగేశ్వరరావు ట/గొ గంగాజలం, ఆళ్ల లక్ష్మీనారాయణ ల పేరుమీద అయి ఉన్నాయని వారి పేర్లను ఆన్లైన్ నుంచి రద్దు పరచి అసలు హక్కుదారులైన తమ పేరును ధరణి పోర్టల్ యందు నమోదు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్ ఏ ఓ కొత్తగూడెంకు ఎండార్స్ చేసినారు. కొత్తగూడెం మండలం, రామవరం కు చెందిన మహమూదా బేగం తన యొక్క భర్త చనిపోవడం వలన కూలి పనులకు వెళ్తూ పిల్లలను పోషించుకుంటున్నానని కుటుంబ పోషణ భారమైనదని, ముస్లిం మతానికి చెందిన వారమని తనకి ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేయగా పరిశీలించిన కలెక్టర్ తగు చర్య నిమిత్తం డీమ్వో కు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం నాయకులగూడెం కు చెందిన ఆదివాసి గిరిజనులు తాము 2010 సంవత్సరము నుండి పోడు నరుక్కొని, ఈ పోడు భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని తమ యొక్క భూమిని దేవీలాల్ అనే భూస్వామి అధికార బలంతో దొంగ పట్టాలు చేయించుకుని ఈ భూమిని అనుభవించుటకు ప్రయత్నిస్తున్నాడని తమకు న్యాయం చేయాలని దరఖాస్తు చేయగా పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం



ఆర్డీవోకు ఎండార్స్ చేయడం జరిగింది. సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామం కి చెందిన షేక్ అఫ్జల్ తన తండ్రి గారు అయినా షేక్ కాసిం అలీ కి తన తల్లిగారు అయిన శ్రీమతి షేక్ అబిదా గారు లీగల్ గా భార్య అయి ఉన్నారని తన యొక్క తండ్రి తన తల్లి జీవించి ఉన్న కానీ తల్లి గారి పోషణ చూడకుండా అక్రమ సంబంధం పెట్టుకొని ఆమె యొక్క మొదటి భర్త గారి ద్వారా కలిగిన కుమారుడుతోనే జీవనం కొనసాగిస్తున్నారు. తన తండ్రి గారికి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో గల భూమి మొత్తం విస్తీర్ణం య. 3.06 కుంటలు గల భూమి తన తండ్రి గారు షేక్ ఖాసిం అలీ ట/గొ కీర్తిశేషులు షేక్ మౌలానా పేరున ఉన్నది. కావున తన తండ్రి గారు నుండి చట్టపరంగా రావలసిన ఆస్తిని తనకీ తన తల్లి గారికి రాకుండా ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం చంద్రుగొండ తాసిల్దార్ కు ఎండార్స్ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన దిమ్మె ధ్వంసం

## ...పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పెద్ద మొత్తం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం కోసం గౌతమిపురం కాలనీ 11 లో వార్డులో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ దిమ్మెను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. రేగా అభివృద్ధిని ఓర్వలేని వారు ఈ పనికి తెగించారంటూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో గుర్తు తెలియని ఫిర్యాదు చేశారు.

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టి నగర్ గ్రామ పంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు ఆహ్వానించారు. మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టి నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, సహా ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుంచి కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మన్యాన్ని వణికిస్తున్న విష జ్వరాలు


**... డెంగ్యూ, మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి .... మొబైల్ మెడికల్ టీముల ద్వారా వైద్యం అందించాలి**

**భద్రాచలం,సెప్టెంబర్ 11( మనం న్యూస్):** భద్రాచలం నియోజక వర్గం చర్ల, దుమ్ముగూడెం మండలాలలో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల ప్రభావం రోజురోజుకు పెరుగుతున్నందున అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మండలాల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు సోకిన గ్రామాలకు మొబైల్ వైద్య బృందాలను పంపించి సకాలంలో వైద్యం అందించాలని వారు కోరారు. భద్రాచలం నియోజకవర్గం లో చర్ల మండలంలో సుమారు 20 రోజులు నుండి డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ స్తున్నాయని అన్నారు. చర్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయటంతో పాటు వైద్య సిబ్బంది మందులు అందుబాటులో ఉంచాలని అందుకు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను వారు కోరారు. ఇప్పటికే జ్వరాల బారిన పడినటువంటి పేదలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మందులు, వైద్య బృందాన్ని వైద్య పరీక్షలను నిర్వహించడంలో కొంత లోపం ఉన్నదని, రోగ నిర్ధారణ పరీక్షలకు అప్పులు చేసి మరి ఆర్థికంగా ఖర్చు పెడుతున్నారని అన్నారు. ప్రైవేటు వైద్యాన్ని ఆశించడం వల్ల పెద్ద మొత్తంలో ఆర్థికంగా ఖర్చు అవుతుందని ఐనా రోగ నిర్ధారణ సరిగా జరగక భద్రాచలం లాంటి ప్రాంతంలోకి వెళ్లి ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. దీనివలన ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు చోకిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రు లు లేదా



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం ద్వారా ఆర్థిక సమస్య కొంతైనా తీరుతుందని, భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు మందులు అందుబాటులో ఉన్నాయని వారి సేవలు ఉపయోగించుకోవాలని వారు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ వినతి



**దమ్మపేట, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :**

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయని, ఏ ఒక్క సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదన్నారు. అనేక వాగ్దానాలు ఇచ్చిన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా ఏ ఒక్క దానినీ సంపూర్ణంగా అమలు చేయట్లేదన్నారు. అరకొర ఇస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్కె దస్తగిరి .జిల్లా సమితి సభ్యులు .తంగేళ్ల మూడి శివకృష్ణ .మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ. రైతు సంఘం నాయకులు .కుకలకుంట సత్యనారాయణ .బెజవాడ రాము. జాన్ బి. నక్క నాగమణి .వీరలక్ష్మి. రాధిక .ప్రసాద్ .గాజు బోయిన కృష్ణవేణి .కుమారి .తదితరులు పాల్గొన్నారు.

# నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడి ఉద్యోగులు

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని తహశీల్దార్‌కార్యాలయం ఎదుట సోమవారం అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత కల్పించి, మినీ టీచర్లను బే శరతుగా మెయిన్ టీచర్లు గా గుర్తించి ఆయాలని నియమించాలన్నారు. సిఐటియు అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం జయశ్రీ,



విజయ, పునెం సుజాత, కళావతి, మమత, మల్లీశ్వరి, టి శిరీష, సరిత, సుభద్ర, జయచిత్ర, ఈసం లక్ష్మి, మల్లుబాయి పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లకు గ్రాటిటీ చట్టాన్ని అమలు చేయాలి

## మినీ అంగన్వాడీ కేంద్రాలకు హెల్పర్లను నియమించాలి

**చర్ల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు మినీ టీచర్లకు హెల్పర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చట్టాన్ని అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు 10 లక్షలు హెల్పర్ కు 500000 ప్రకటించాలని మినీ అంగన్వాడీ కేంద్రాలను ఎటువంటి షరతులు లేకుండా మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం వెంటనే జీవో ఇవ్వాలని మినీ అంగన్వాడీ కేంద్రాలకు హెల్పర్లు నియమిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు హెల్పర్లు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టిన నేపథ్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చర్ల ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో తొలిరోజు సమ్మెను చర్ల మండల కేంద్రంలో ప్రారంభించి మాట్లాడారు ఆగస్టు 18వ తేదీన అంగన్వాడీ ఉద్యోగ సంఘాలతో మంత్రి సత్యవతి రాథోడ్ జరిపిన చర్చలు ఇచ్చిన హామీలు వాటికి విరుద్ధంగా ఆగస్టు 25వ తేదీన మంత్రిగారు ప్రకటన జారీ చేశారని ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించినందువల్లనే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. 2017 నుంచి రావాల్సిన టిఏడిఏలను చెల్లించాలని కేంద్రం పెంచిన వేతనాల ఏరియల్ చెల్లించాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న టీచర్ హెల్పర్ పోస్ట్ లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం విజయశీల సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కమల మనోహరి ఇర్పా సత్యవతి త్రివేణి కృష్ణవేణి విజయలక్ష్మి రాణి అనురాధ రాధ శమంతకమణి నాగమణి తదితరులు పాటు చర్ల మండలంలోని అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు హెల్పర్లు సంపూర్ణంగా సమ్మెలో పాల్గొన్నారు.



## విజయవంతమైన కంటి పరీక్షా శిబిరం



**భద్రాచలం ,సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. శరత్ మాక్స్ విజన్ ఐ ఆసుపత్రి వరంగల్ ఆసుపత్రి సిబ్బంది అశోక్,మామిడి మహేందర్ కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో కేటరాక్టు కలిగిన వారిని గుర్తించి,వారిని సోమవారం మధ్యాహ్నం వారి,వారి వాహనములలో వరంగల్ ఆసుపత్రికి ఆపరేషన్ చేయుటకు తీసుకువెళ్లారు. తీసుకు వెళ్లిన వారిని ఆపరేషన్లు నిర్వహించి. ఉచితముగా మందులు, ఉచిత భోజన,ఉచితంగా వసతి సౌకర్యం కల్పించి రేపు తిరిగి మళ్లీ వారి వాహనంలో భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ ఆఫీసు వద్ద దింపుతారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. డి కృష్ణమూర్తి కోశాధికారి. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. నాలం సత్యనారాయణ. నాయకులు టి శివ ప్రసాద్. ఎస్ రాజబాబు. మాదిరెడ్డి రామ్మోహనరావు. ఏటకాని సత్యనారాయణ. సుబ్బయ్య చౌదరి. దాసు. రాంబాబు. ఎం వి ఎస్ నారాయణ. కన్నయ్య లాల్. ఐ బాబురావు. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్స్ టీచర్స్ నిరవధిక సమ్మె



**బూర్గంపహాడ్:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్స్ తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఎండనక వాననక సెలవులు ఇచ్చిన ఇయ్యకపోయినా అంగన్వాడి కేంద్రాలలో చాలీచాలని జీతాలతో తమ కుటుంబాలను గడుపుకుంటున్నామని, తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలో ఉన్న మూడు సెక్టార్లలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అరుణ. ఎ. రమణ. అనసూర్య. కృపా వరం. ధనలక్ష్మి పుల్లమ్మ ఈశ్వరి పద్మ తో పాటు సుమారు 150 మంది అంగన్వాడీ టీచర్స్ ఈ నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు

# కదం తొక్కిన అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్!

..భారీ ప్రదర్శన,బాబాసాహెబ్ విగ్రహం వద్ద నిరసన
..మూతపడిన అంగన్వాడీ కేంద్రాలు!
..మద్దతు తెలిపిన సీఐటీయూ, వ్యకాస రాష్ట్ర నేతలు

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ ) :** పట్టణ పుర వీధుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో సత్తుపల్లి, వేంసూరు మండలాల అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కదం తొక్కారు.సీఐటీయూ, ఏఐటియుసి కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణతో తల పెట్టిన అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె సోమవారం మొదటి రోజు ఆందోళనలో భాగంగా స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి బాలాజీ దియేటర్, సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ మీదుగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తు వందలమంది అంగన్వాడీ అమ్మలు భారీ ప్రదర్శన నిర్వహించారు.బాబా సాహెబ్ విగ్రహం ఎదుట రాజ్యాంగ హక్కులకు భంగం కలుగుతుందౌటు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు మండలాలలో అంగన్వాడీ కేంద్రాలు పూర్తిగా మూత పడ్డాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, జాజిరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,జిల్లా కమిటి సభ్యులు కొలికి పోగు సర్వేశ్వరరావు వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు వి.సుశీల,పి .ఉదయశ్రీ,నేతలు ఎస్.జీవమ్మ,షకీ నా,నాగే ంద్ర,విజయలక్ష్మి, రామేశ్వరి,పుష్ప,శ ాంతకుమారి,లక్ష్మి, బూసిమ్మ,పద్మజ,లలిత,కళావతి,రాజ్యలక్ష్మి,హైమావతి,రత్న కుమారి లతో పాటు మరో 300 మంది పాల్గొన్నారు.



## పదిరావురికి మరో అరుదైన గౌరవం...




**అశ్వపురాం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన (వాస్తు రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ వాస్తు సామ్రాట్ ,వాస్తు పితమహా, వాస్తు రంగంలో అమెరికా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన) పదిరావురి శ్రీనివాస చారికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇంటర్నేషనల్ జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డు దక్కింది. ఈ అవార్డును తిరుమల తిరుపతి చైర్పర్సన్ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, స్థానిక ఎంపీ గురుమూర్తి, టిటిడి ఆలయ ఈవో తిరుపతి మునిసిపల్ చైర్మన్ ఎల్ వర్మ తదితరులు అందజేశారు, ఆస్ట్రాలజీలో రంగంలో ప్రతిభ చూపిన శ్రీనివాసచారికి ఐ ఏ ఎఫ్ వారు తిరుమల ఆస్ట్రాలజీ రంగానికి రెండు తెలుగు రాష్ట్రాల చైర్ పర్సన్ గా నియమించారు. ఈ నెల 9న నియామక పత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో, స్థానిక ఎం.పీ ప్రతినిధులు అందజేశారు. శ్రీనివాసచార్యులు ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. అసమాన్యుడిగా మొండికుంట గ్రామం నుండి వాస్తు రంగంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటు ఆస్ట్రాలజీ లో రెండు తెలుగు రాష్ట్రాల చైర్ పర్సన్ గా అరుదైన గౌరవం లభించడం పట్ల శ్రీనివాస చారిని పలువురు అభినందించారు.

## ఎల్ఐసి వారోత్సవాల్లో భాగంగా రోడ్‌షో



**సత్తుపల్లి టౌన్:** ఎల్ ఐ సి 67 సంవత్సారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. .. ఇన్సూరెన్స్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఎల్ ఐ సి సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి లో రోడ్ షో నిర్వహించారు. స్థానిక పుర వీధులలో మోటార్ సైకిల్స్ పై ఏజెంట్స్,సి ఎల్ ఐ ఎ ఎస్ , డెవలప్మెంట్ ఆఫీసర్స్, ఉద్యోగులు, అధికారులు అందరూ రోడ్ షో నిర్వహించారు. ఎల్ ఐ సి ఘనతను చాటుతూ అత్యంత ఉత్సాహంగా ఈ రోడ్ షో నిర్వహించారు.

# ముళ్ళ పొదలతో అల్లుకున్న కాకరవాయి రోడ్డు

..ఇబ్బందులు గురవుతున్న వాహనదారులు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** రఘునాథపాలెం నుండి కాకరవాయి వెళ్ళు దారి ప్రమాదకరంగా మారింది. సర్కారు కంపచెట్లు ఇరువైపులా ఏపుగా పెరిగి మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనదారులు కనిపించడం లేదు. కనీసం ప్రమాద సూచిక బోర్డు కూడా లేకపోవడంతో ఎదురుగా వస్తున్న వాహానాన్ని తప్పించుకోవడం కోసం సైడ్ మార్జిన్ లోకి వెళ్దామన్నా దట్టమైన ముళ్ళ చెట్లు పెరగడంతో వాహనాలు ఢీకొనే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రఘునాధపాలెం మూలమలుపు వద్ద రోడ్డు కలపకుండా వదిలేయడంతో చిన్న వర్షం వచ్చినా బురదగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో భయంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. కాకరవాయి కట్ట పై బీటీ రోడ్డు పూర్తిగా కృంగిపోవడంతో నిత్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యుద్ద ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులను ప్రయాణికులు కోరారు.



# జిల్లా లో మూతబడిన అంగన్వాడీ కేంద్రాలు

- కిక్కిరిసిన సమ్మె శిబిరాలు
- సమ్మె లో పాల్గొన్న 3వేల మంది అంగన్వాడీ లు
- సమస్యలు పరిస్కరించ కుండా ప్రభుత్వం బెదిరింపులా ?
- సమస్యలు పరిస్కారం కోసం పోరాటాలే శరణ్యం

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మనంప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ఏఐటీయూసీ – సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మీని టీచర్స్ సమస్యలు పరిస్కారం కోసం జరుగుతున్న అంగన్వాడీ కేంద్రాలు సమ్మె ఎఫెక్ట్ తో దాదాపు 90శాతం కేంద్రాలు మూతపడ్డాయని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలియచేసారు. భద్రాద్రి జిల్లా లో మూడువేల మంది అంగన్వాడీలు ఉండగా 2 వేల 800 మంది సమ్మె లోకి వచ్చారని సమ్మె నేపథ్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ కమిషనర్, పీడీ , సీడీపీఓ , సూపెర్వైజర్ లు సమ్మె కు వెళ్లకుండా అనేక విధంగా వేధింపులకు గురి చేశారని కార్యదర్శులతో సెంటర్ తాళాలు పగలు కొట్టి అంగన్వాడీ కేంద్రాలు స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు . అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రమోట్ చెయ్యాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పెన్షన్ 10వేలు, గ్రాడ్యూటీ 10 లక్షలు, కారుణ్య నియామకాలు చూపెట్టాలని , హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం , ఐడికార్డ్స్ , ఇవ్వాలని , డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు , ప్రభుత్వం వేధింపులు కాకుండా సమస్యలు పరిస్కారానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జమలయ్య , అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొనె మణి , విజయ, సునీత , శోభా రాణి , భారతి , రమాదేవి , రూప , మాదవి , తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా ధన్బాద్ గ్రామపంచాయతీలో సింగరేణి ఉచిత మెడికల్ క్యాంప్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మనం ప్రతినిధి):** సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెంరాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని ధన్బాద్ గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలకు సోమవారం షుగర్ వ్యాది, బిపి, గుండె, ఊబకాయం, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం. డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ ఏం పరశురాములు, స్టాఫ్ నర్స్ సీమ, వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 30 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సీనియర్ పి.ఓ. ఎం. శ్రావణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సర్పంచ్ బి. రాందాస్, పంచాయతీ సెక్రెటరీ కే.ఉపేందర్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కార్యదర్శి బల్ల సాయికుమార్ అనారోగ్యంతో మృతి



**భద్రాచలం ,సెప్టెంబర్ 11( మనం న్యూస్ ):** సీపీఐ భద్రాచలం పట్టణ నాయకులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయి కుమార్ అనారోగ్యంతో ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ మృతి చెందారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు భావాలపై మక్కువతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో జాయిన్ అయి అంచెలంచెలుగా ఎదుగుతూ పట్టణ కార్యదర్శి గా కొనసాగుతున్నారు . ఏరియా వైద్యశాల వర్కర్స్ సమస్యలు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె, ఆటో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి కార్మికులకు అండగా ఉన్నారు సాయికుమార్ ముదిరిపట్ల సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాం ప్రసాద్ , తవ ఝమళ్ల వెంకటేశ్వరరావు( టీవీ) సిపిఐ పట్టణ కార్యదర్శి సునీల్ కుమార్,సిపిఎం నాయకులు కాంగ్రెస్, టిడిపి, బిజెపి పార్టీల నాయకులు కూడా సాయికుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు .

## కస్టమ్ హైరింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** దమ్మపేట ఆదర్శ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ ను అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యం యల్ ఏ మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర పరికరాలు రోజువారీ తక్కువ అద్దెతో ఇక్కడ లభిస్తాయని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని అందరూ సద్వినియోగము చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం పి పి సోయం. ప్రసాద్ , వైస్ యం పి పి. దారా. మల్లిఖార్జునరావు , రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రావు. జోగేశ్వరరావు మందలపల్లి యం పి టి సి దేవరపల్లి. అజయ్ కుమార్ ఏపియం , సి సి లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తుమ్మలను కలిసిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు..



**కరకగూడెం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్):** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును దమ్మపేట, మండలం గండుగులపల్లి లోని వారి నివాసంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్.చందా సంతోష్ కుమార్, టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, డిసిసి మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్, నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్ గాంధీ, బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, బూర్గంపాడు మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కరకగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మణుగూరు మండలం పట్టణ అధ్యక్షులు శివ సైదులు, బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు.

## చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించిన అశ్వారావుపేట కమ్మ సంఘం



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 11 ( మనం న్యూస్ ):** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను అశ్వారావుపేట కమ్మ సంఘం ఖండించింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అన్యాయమని అశ్వారావుపేట కమ్మ సంఘం అధ్యక్షులు సంకురాత్రి సతీష్, ఉపాధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలశీల బాలకృష్ణ, సభ్యులు కాకర్ల వెంకటేశ్వరావు, ఎన్ ప్రసాద్, ఆళ్ల కిషోర్, నరసింమూర్తి, పిచ్చికల నరేంద్ర, రాంమోహన్, నవీన్, శ్రీనివాస్ పేర్కొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినం



**దమ్మపేట, సెప్టెంబర్ 11(మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో అటవీ అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట రేంజ్ ఆఫీస్ నుండి మందలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ కరుణాకరాచారి, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ సత్యం, మరో సెక్షన్ ఆఫీసర్ సతీష్, ఏం మదన్, ఎన్ వి మారేష్, అటవీ శాఖ సిబ్బదితోపాటు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## ఫోక్సో కేసులో నిందితుడికి ఏడాది శిక్ష

### –4 వేల రూపాయల జరిమానా : ఎస్ఐ



**కురవి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్) :** మైనర్ బాలికను వేధించిన కేసులో ఫోక్సో చట్టం ప్రకారం రాజోలు బాలు తండాకు చెందిన భూక్యా ప్రసాద్ కు వాదోపవాదాలు విన్న తరువాత జిల్లా జడ్జి పీ.చంద్రశేఖర్ ప్రసాద్ సంవత్సరం జైలు శిక్ష... నాలుగు వేల రూపాయల జరిమానా విధించినట్లు కురవి ఎస్ఐ గోపి తెలిపారు. 2021లో కేసు నమోదు అయినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపి మాట్లాడుతూ... ఆకతాయిలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోక్సో వంటి కఠిన చట్టాలున్నాయని హెచ్చరించారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం



**పెద్దవంగర, సెప్టెంబర్ 11, (మనం న్యూస్):** వాసవి క్లబ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది, సోమవారం రోజున మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో వాసవి క్లబ్ పెద్దవంగర శాఖ అధ్యక్షులు మంచినీళ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా చంద్రగిరి ప్రభాకర్, శివరాత్రి అంజయ్య లకు మరియు పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ముఖ్య అతిథులు ఎమ్మార్వో జనార్దన్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రాజు చేతుల మీదుగా బహుమతులను అందించి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మాలే మోహన్ రావు, ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఇమ్మడి వెంకన్న, కమటాల వెంకన్న, మధు, శ్రీను, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సదానందం, గౌరవ అధ్యక్షులు భద్రయ్య చారి, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి రామ్మూర్తి, సభ్యులు రాజు, వేణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వర్తించాలి : ఎస్పి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 11(మనం ప్రతినిధి):** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. సోమవారం నాడు మహబూబా బాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ పోలీస్ సిబ్బంది , స్పెషల్ పార్టీ ,మరియు హోం గార్డ్ ఆఫీసర్స్ తో ఏర్పాటు చేసిన దర్బార్ లో జిల్లా ఎస్పీ జీ.చంద్రమోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది యొక్క సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలి అని అన్నారు.ముఖ్యంగా రాబోయే ఎన్నికలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా ప్రతిష్ఠాత్మకంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు అనిల్,భాస్కర్,సొమ్మల్లు,ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బీజేవైఎం నూతన కార్యవర్గం ఎన్నిక



**పెద్దవంగర, సెప్టెంబర్ 11, (మనం న్యూస్):** మండలంలో బిజెపి యువజన విభాగం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం రోజున మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి యువమోర్చా అధ్యక్షులుగా కొయ్యడ ముఖేష్ ప్రధాన కార్యదర్శులుగా అనపురం సుధీర్, కోట కుమారస్వామి లను ఎన్నుకొని నియామక పత్రాలను అందించారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ముఖేష్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సిరికొండ సంపత్, బిజెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, పూసాల శ్రీమన్, బొమ్మరబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి....

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్



**మహబూబాబాద్, సెప్టెంబర్.11(మనం ప్రతినిధి):** ఎస్. ఎస్. ఆర్. 2023 లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం భాగంగా నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18, 19 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, లింగ నిష్పత్తి వారీగా దరఖాస్తు ఫారాలను పరిశీలించి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీఓ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఓటర్ నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ట్రాన్స్ జెండర్లతో తరచుగా సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదు తో పాటు ఓటరు జాబితాలో సవరణలపై ప్రజలను చైతన్యపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులచే ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు, వయోవృద్ధులను ఓటరు జాబితాలో ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. జనాభా, లింగ నిష్పత్తి ప్రకారంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కళాశాలలలో 18, 19 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో చేర్చే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ సమీక్షలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడిల నిరవధిక సమ్మె ప్రారంభం

**గార్ల, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జె ఎ సి తలపెట్టిన నిరవధిక సమ్మె పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలను సోమవారం ప్రారంభించి మాట్లాడారు.అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు యం.శివ, బోజ్యా,వీరు,శ్రీను, యూటిఎఫ్ మాజీ నాయకులు జె.నరసింహారావు,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవి, ఆశా,రమా,ఉమా, రమణ,కౌసల్య, సుజాత తదితరులు సమ్మెకు సంఘిబావం తెలిపారు.ఈ సమ్మెలో యూనియన్ జిల్లా మండల నాయకులు నిలాదేవి, టి.పద్మ,కె.వసంత, సుజాత,క్రిష్ణ కుమారి,ఎమ్మెల్య,విక్టోరియా, చంద్రకళ, రుక్కమ్మ,భాగ్యమ్మ,లక్ష్మి తదితరులు ఉన్నారు



## అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు బిజెపి సంఘీభావం

**పెద్దవంగర, సెప్టెంబర్ 11(మనం న్యూస్):** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చేస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లిస్తుందని, కానీ తెలంగాణ రాష్ట్రంలో అది అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు, అంగన్వాడి ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కింద ఐదు లక్షల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ గెలవగానే అంగన్వాడీల డిమాండ్ లను అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,బిజెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కుమార్, వరంగల్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు భిక్షం నాయక్, శివ, భాస్కర్, ముకేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు మోతాదుకుమించి వాడరాదు : ఏఓ

**గార్ల, సెప్టెంబర్ 11( మనం న్యూస్):** చీడ పురుగుల నియంత్రణకు రసాయన ఎరువులు మోతాదుకుమించి వాడరాదని గార్ల మండల వ్యవసాయ అధికారి రామారావు అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని శేరిపురం గ్రామంలో ఏఓ ఆధ్వర్యంలో వరి మిర్చి పత్తి పంటలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రామారావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరి పత్తి మిర్చి పంటలపై తెగుళ్ళు పురుగులు సూక్ష్మ దాతు లోపాల గురించి పలు సూచనలు చేశారు. రసాయనిక ఎరువులు మోతాదుకుమించి వాడవద్దని పురుగులు తెగుళ్ళ నివారణకు సరియైన మందులు పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం పత్తి పూత దశలో ఉన్నందున ఈ దశలో రసం పీల్చే పురుగుల నివారణకు థయోమిథాక్సిన్ 0.5 గ్రాములు లేదా ఎసిటామాప్రైడ్ 0.3 గ్రాములు ఒక లీటరు నీటికి 10 గ్రాముల 19:19:19 తొ కలిపి పిచికారి చేయాలని సూచించారు. మిర్చి వేరుకుళ్ళు కాడ కుళ్ళు తెగుళ్ళకు కాపర్ ఆల్సిక్లోరైడ్ ను 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కల మొదలు భాగంలో తడపాలని సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలకు ప్రభుత్వం పోడుభూములకు కూడా సబ్సిడీ అందిస్తున్నదని ఈ పంట రైతులకు లాభదాయకంగా ఉంటుందని రైతులు లాభదాయక పంటలపై అవగాహన పొందాలని ఏఓ రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.